ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఇంటర్ ఫలితాల్లో చివరి స్థానం

◆ తొలి ఏడాది 63, రెండో ఏడాదిలో 73 శాతం ఉత్తీర్ణత

◆ గతం కంటే కాస్త మెరుగైనా అట్టడుగునే..

◆ అనకాపల్లి జిల్లాలో నిరాశపరిచిన రిజల్ట్స్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

రాష్ట్రంలో ఇంటర్ ఫలితాల్లో అనకాపల్లి జిల్లా చివరి స్థానంలో ఉంది. అయితే, గతేడాది కంటే కొంత మెరుగుపడింది. ఈ ఏడాది మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత 63 శాతం నమోదుకాగా, గతేడాది 52 శాతం వుంది. సీనియర్ ఇంటర్‌లో ఈ ఏడాది ఉత్తీర్ణత 73 శాతంకాగా గతేడాది 66 శాతంగా వుంది. శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో జిల్లా సగటు ఉత్తీర్ణత గర్వపడేలాలేదు. ఇంటర్ రెండో ఏడాది ఫలితాల్లో జిల్లా చివరన వుండగా, తొలి ఏడాది ఫలితాల్లో కొంత పురోగతివుంది. యాజమాన్యాల వారీగా ఫలితాలు పరిశీలించినప్పుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫలితాలు ఆశాజనకంగాలేవు. తొలి ఏడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 43.74 శాతం, రెండో ఏడాదిలో 60.73 శాతం ఫలితాలొచ్చాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫ్యాకల్టీ సరిగాలేకపోవడంతో ఆ ప్రభావం విద్యార్థుల ఉత్తీర్ణతపై పడింది. హైస్కూల్ ప్లస్‌లోనూ ఫ్యాకల్టీ సమస్య వెంటాడుతోంది. దీంతో మొదటి సంవత్సరం ఫలితాలు అక్కడ 36.66 శాతం వచ్చాయి.

ఈ ఏడాది జూనియర్ ఇంటర్‌లో 10,279 మంది పరీక్షలు రాయగా, 6437 మంది (63 శాతం) ఉత్తీర్ణత సాధించారు. రెండో ఏడాదిలో 9,512 మందికి 6,942 మంది (73 శాతం) పాసయ్యారు. జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో తొలి ఏడాది ఇంటర్ విద్యార్థులు 458 మంది పరీక్షలు రాయగా 392 మంది (86 శాతం), రెండో ఏడాది 397 మంది పరీక్షలు రాయగా 360 మంది (90.68 శాతం) ఉత్తీర్ణులయ్యారు. బిసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత ప్రయివేటు కాలేజీల కంటే బాగుంది. మొదటి ఇంటర్‌లో 95.36 శాతం, సీనియర్ ఇంటర్‌లో 95.48 శాతం ఉత్తీర్ణులయ్యారు.

వృత్తి విద్యా కోర్సుల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 2,174 మంది పరీక్షలు రాయగా 1217 (56 శాతం) మంది, రెండో ఏడాదిలో 2,128 మందికిగానూ 1429 మంది (67.15 శాతం) పాసయ్యారు.

ప్రతిభ కనబరిచిన శ్రీ విశ్వ విద్యార్థులు

సత్తా చాటిన విశాఖ విద్యార్థులు

◆ మొదటి సంవత్సరంలో 79, రెండో సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత

◆ రాష్ట్రంలో నాలుగో స్థానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇంటర్ ఫలితాల్లో విశాఖ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 40,098 మంది విద్యార్థులు హాజరుకాగా 31,866 (79 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరం ఫలితాల్లో 36,479 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 31,761 (87 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానంలోనూ, రెండో సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఆరో స్థానంలోనూ నిలిచారని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా 2024 ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 77 శాతంతో, రెండో సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణతతో విశాఖపట్నం జిల్లా రెండింటా రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే.

15 నుంచి

చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తూర్పు తీర సముద్రంలో ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు చేపల వేట నిషేధించబడిందని మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్య సంపద పరిరక్షణ, పునరుత్పత్తి, నిర్వహణ దృష్ట్యా సముద్రంలో చేపల వేట నిషేధం అమలుచేస్తున్నట్టు పేర్కొన్నారు. మోటార్ ఇంజిన్ బోట్లు, మెకనైజ్డ్ బోట్లకు ఇది వర్తిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులందరూ ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

పోలమాంబ జాతరకు ఏర్పాట్లు

▶ వార్త 8లో..

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

▶ వార్త మెయిన్‌లో..

ఉక్కులో తొలగింపు కుట్రలు..!

▶ వార్త 2లో..

నేడు రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం

- సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి రాక

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం పేరుతో ఆదివారం ఉదయం 10:30 గంటలకు సాంస్కృతిక కళా ప్రదర్శన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రజా నాట్యమండలి, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) విశాఖ జిల్లా కమిటీలు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. దీనికి ముఖ్య అతిథిగా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి హాజరుకానున్నట్టు వెల్లడించాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతతత్వ విధానాల వల్ల నేడు దళితులు, ఆదివాసీలు, మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయని, మహిళలకు, కార్మిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపాయి. కవులు కళాకారులు, ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతున్న తరుణంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉద్ఘాటించాయి. ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఎల్ఐసి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి కళాకారుల ప్రదర్శన నిర్వహించి మిగతా 2లో..

కార్మికులను బానిసలుగా చేసే..

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

◆ మే 20 అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి

◆ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కార్మికులను బానిసలుగా చేసేటటువంటి లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న తలపెట్టిన అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు పిలుపునిచ్చారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో 'లేబర్ కోడ్స్‌ను రద్దుచేయాలి.. మే 20న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి' పేరిట వేసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తోందని తెలిపారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాలు బేరమాడే హక్కును కోల్పోతారన్నారు. పనిగంటలు పెరుగుతాయన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కోల్పోతారన్నారు. అందుకే దేశంలో ఉన్నటువంటి కేంద్ర మిగతా 2లో..

SREE NAVODAYA

EM School | Junior College | IIT-Medical Akademy

SCHOOLS : DABAGARDENS 9985757699 | SUJATHANAGAR 9912343663

COLLEGES : GURUDWAR 9948757699 | SUJATHANAGAR 9705767599 | PENDURTHI 9703677599

New Building @ Gurudwara

Invitation

You are cordially invited to the inauguration ceremony of our new college building! Join us as we celebrate this milestone in our institution's history. The ceremony will feature esteemed Guests, Faculty member, beloved Parents & Students.

Course Offered : LKG to 10th Inter + IIT/NEET DEGREE

Date : 13-04-2025

Time : 10:00 am

Venue : Gurudwara

Chief Guest

Shri Penmetsa Vishnu Kumar Raju

Member of the Legislative Assembly, North Visakhapatnam of Andhra Pradesh

Guest of Honour

Shri MMN. Parasurama Raju

BJP District President

Esteemed Guests

Shri B.Murali Prasad, Deam, Sree Navodaya Educational Institutions

Smt. B.Bhavani, Director, Sree Navodaya Educational Institutions

Distinguished Guests

Shri Dr.B.R.S.Narayana, Secretary & Correspondent, Sree Navodaya Educational Institutions

Smt. B.Viswa Keethi, Director, Sree Navodaya Educational Institutions

Your Presence will honour this occasion

We look forward to your presence !

మొదటి పేజీ తరువాయి..

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

కార్మిక సంఘాలన్నీ ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. దీన్ని జయప్రదం చేయడం ద్వారా మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సమ్మె జయప్రదం కోసం విస్తారంగా కింద వరకూ కార్మిక వర్గంలోకి విషయాలను తీసుకువెళ్లేందుకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బి.జగన్, జి.అప్పలరాజు, పబ్లిక్ సెక్టార్ కో – ఆర్డినేషన్ కమిటీ కో – కన్వీనర్ కెఎం.కుమార మంగళం పాల్గొన్నారు.

నేడు రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం

అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక కళా ప్రదర్శన ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాన్ని చేపడతామని ఆయా కమిటీల నాయకులు టి.చిరంజీవి, ఎం.సుబ్బన్న, ఎం.చంటి, జి.రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వేగా ఆభరణాల ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరైన అతిథులు

వేగా బంగారు, వజ్రాభరణాల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : బంగారు, వజ్రాభరణాల వ్యాపార సంస్థ వేగా జ్యుయలరీ విశాఖపట్నంలో మొట్టమొదటిసారిగా తమ వివాహ బంగారు, వజ్రాభరణాల ప్రదర్శనను శనివారం ఉదయం బీచ్ రోడ్‌లోని ఐటిసి గ్రాండ్ బే హోటల్లో ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ మార్కెటింగ్ మేనేజర్ అశ్విన్ ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సోమవారం వరకూ నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో సాంప్రదాయ, వివాహ బంగారు వజ్రాభరణాలు పలు డిజైన్లలో లభిస్తాయన్నారు. విశాఖ నుంచి పలువురు కొనుగోలుదారులు తమకు ఆన్లైన్ ద్వారా ఆర్డర్లు పంపుతున్నారని, ఈ క్రమంలో వారికి మరింత చేరువయ్యేందుకుగాను ఈ ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వేగా బిజినెస్ హెడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బంగారు ఆభరణాలపై మజూరీ ఛార్జీ లేకుండా, అన్ కట్ డైమండ్ ఆభరణాలపై మజూరీ, తరుగు లేకుండా, వజ్రాభరణాలపై ఒక క్యారెట్‌పై 25 శాతం తగ్గింపు ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ ప్రదర్శనలో పోల్కి, కందన్, విక్టోరియన్, జడావ్ వంటి డిజైన్‌లను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో వేగా జ్యుయలర్స్ మేనేజర్లు గౌరీశంకర్, సత్య ప్రసాద్, బాలదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గురువయ్య యాదవ్

న్యాయం చేయండి

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : టిడిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి చేతిలో మోసపోయిన వారికి న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ప్రధాన కార్యదర్శి కోన గురువయ్య యాదవ్ కోరారు. శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడుతూ అనంతలక్ష్మి, ఆమె భర్త వెంకటరావు కలిసి గాజువాక ప్రాంతంలో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పార్టీ మహిళా నాయకురాలిగా ఉండి కొత్తూరు నరేంద్రను పోలీస్ స్టేషన్‌లో, పోలీసుల సమక్షంలో చెప్పుతో కొట్టడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. మచ్చ లేదని చెప్పుకుంటున్న అనంతలక్ష్మి గాజువాక ప్రాంతంలోని గాజుల లక్ష్మి, వెలమ వెంకటరమణ, పిల్ల ధనలక్ష్మి, ఎర్ర రాజేశ్వరి తదితరులను మోసం చేయడమే కాక వేధింపులకు గురిచేశారని ఆరోపించారు.

ఉక్కులో తొలగింపు కుట్రలు..!

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

'కూటమి' పాలకుల నోట్లో పచ్చివెలక్కాయ పడిందా ?. 'ఉక్కు'లో ఉద్వాసనలపై వారు ఎందుకు మాట్లాడడం లేదు ? 'ప్రైవేటీకరణ జరగనే జరగదు.. కార్మిక సంఘాలు అనవసరంగా కేంద్రంపై ఆరోపణలు చేస్తున్నాయి' అంటూ నొచ్చుకునే టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఇప్పుడు ఎక్కడున్నారు ? రోజుకో తీరున స్టీల్ యాజమాన్యం కార్మికులను అవస్థలకు గురిచేస్తున్నా 'కూటమి' మౌనం దాల్చడం దేనికి ? విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మొన్నటి ఎన్నికల్లో సాధించిన ఐదు లక్షల మెజారిటీలో స్టీల్ కార్మిక కుటుంబాలు లేవా ? గాజువాక ఎంఎల్‌ఎ పల్లా శ్రీనివాసరావు ప్లాంట్ రక్షణ కోసం చేపట్టిన దీక్షలు దొంగ దీక్షలేనా ? అధికారంలోకి వచ్చాక తొలి పోరాటం స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసమేనంటూ చెప్పిన మాటలేమయ్యాయి ?!. ఇలాంటి ప్రశ్నలన్నీ విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికుల నుంచి వస్తున్నాయి. ఒకటా, రెండా ఏకంగా నాలుగేళ్లుగా ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రైవేటీకరణను వ్యతిరేకించేందుకు ఆ పార్టీల నేతలెవరూ సాహసించడం లేదంటే పరిస్థితి ఎంతదాకా వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.

తీవ్ర మనోవేదనలో కార్మికులు

స్టీల్ ప్లాంట్‌లో ఉక్కు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే కార్మికుల అడ్డగోలు తొలగింపునకు యాజమాన్యం కుట్రలు పన్నడం తాజాగా సర్వత్రా చర్చనీయాంశమైంది. కార్మికులు తమ జీవనోపాధి సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను సైతం పక్కనపెట్టి ప్లాంట్ రక్షణ కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంగతి తెలిసిందే. తెల్లారి లేస్తే ప్లాంట్‌లో యాజమాన్యం ఏ కొత్త సమస్యను సృష్టించి అవస్థలకు గురిచేస్తుందోనన్న ఆందోళన, మానసిక వేదన ఉక్కు కార్మికులను నిరంతరం కలచివేస్తుందంటే ఆశ్చర్యం కలుగక మానదు. కార్మికులను అడ్డగోలుగా తొలగించడం, ఉత్పత్తిని క్షీణింపజేసే చర్యలు, కాంట్రాక్టు కార్మికులను విధులకు రాకుండా అడ్డగించే యత్నాలు, ప్లాంట్‌లో విద్య, వైద్య

సదుపాయాలపై వేటు వేసే చర్యలు ఇలా గడచిన నాలుగేళ్లుగా కేంద్రం ఆదేశాలతో స్టీల్ యాజమాన్యం చేస్తూనే ఉంది. వీటన్నిటినీ తట్టుకుని కార్మికులు నిలబడ్డారు. జీతాలు సకాలంలో అందకపోయినా ఉక్కు రక్షణే ధ్యేయంగా ముందుకు సాగడం నిజంగా చారిత్రాత్మకమైన విషయంగానే చూడాలి.

కాంట్రాక్టు కార్మికులపై వేటు

సుమారు 2500 మందికిపైగా కాంట్రాక్టు కార్మికులను స్టీల్ యాజమాన్యం ఈ కాలంలో తొలగించేసింది. గత నెలలో 1213 మంది పర్మినెంట్ కార్మికులను విఆర్‌ఎస్, ఉద్యోగ విరమణ పేరిట బయటకు పంపేసింది. కూటమి పాలన మొదలైన మూడు నెలలకే అంటే అక్టోబర్‌లోనే సుమారు నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఒకేరోజు ఉద్వాసన పలికేందుకు కేంద్ర నిర్ణయంతో స్టీల్ యాజమాన్యం సిద్ధం కాగా కార్మికులంతా గట్టిగా పోరాడడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాంట్రాక్టు కార్మికులు ఉక్కు ఉత్పత్తిలో అత్యంత కీలకంగా ఏళ్లుగా పనిచేస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న వారిని తొలగించాలన్న నిర్ణయాన్ని యాజమాన్యం తీసుకోవడం కార్మికాగ్రహానికి కారణంగా ఉంది. వీరికి నోటీస్‌గానీ, ఉద్యోగ విరమణ సందర్భంగా ఒక్కరూపాయి కూడా ఇవ్వడానికి యాజమాన్యం సిద్ధంగా లేదు. కార్మికులను ఎలాగైనా బయటకు తోసేసే ప్రయత్నాల్లో ఉంది. కార్మికులు ఖాళీ అయిపోతే ఉత్పత్తి ఎవరు చేస్తారన్న ప్రశ్నకు కూటమి నేతల వద్ద సమాధానం దొరకడం లేదు. తొలగింపులను నిరసిస్తూ ఈ నెల 16 నుంచి కాంట్రాక్టు కార్మికులు స్టీల్‌ప్లాంట్‌లో నిరవధిక సమ్మెకు దిగుతున్నారు.

మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి – విఆర్.పురం : మార్కెట్ కమిటీ సభ్యులుగా ఇటీవల నియమితులైన విఆర్ పురం మండలానికి చెందిన ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావులను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ శాలువాలు కప్పి డైరీలను అందజేసి సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు శ్రమించి ఎన్నో పదవులను పొంది కూడా పార్టీ ఆదేశించిన మేరకు మార్కెట్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకమన్నారు. రైతాంగానికి కార్మిక వర్గానికి అండదండలుగా వీరి పదవులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి బొర్రా నరేష్. ఐటిడిపి కన్వీనర్ ఎం.సిద్దు, బొర్రా నరసింహారావు, దేవస్థానం చైర్మన్ ఆదినారాయణ. శ్రీరామగిరి సుధాకర్, చంద్రశేఖర్, పి సుదర్శన్, మల్లికార్జునరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ ఎం శంకర్‌రావు, ఎం.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. NO. 25/2024 IN D.R. 62 / 2020

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Seethammapeta Branch, VSP-16
Rep.by its Manager ...DECREE HOLDER
And:
Mr. Ch.Arjuna Rao & 6 others
. . . JUDGEMENT DEBTORS.

R 54 NOTICE TO JDR-5

JDR-5: Mr. Paidi Ramesh,
S/o. Sri Rama Murthy, R/at. Flat No.303
Sri Shanthi Land Mark (North)
Vuda Colony, Madhavadhara,
Visakhapatnam - 530 027

ఇందుమూలంగా మీకు తెలియపరచునది ఏమనగా కోర్టు వారి నోటీసు ఆర్డర్ 21 రూల్ 54 ప్రకారం మీకు నోటీసు ఆర్డర్ చేసియున్నారు. సదరు అమలు పిటిషను **తేది:28-04-2025** వాయిదా అయివున్నది. పై వాయిదా రోజు హాజరై మీ ఆక్షేపణలు తెలియపరుచుకొవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియపర్చుడమైనది.

SCHEDULE

Flat bearing No. 303, D.No.39-27-41/4/15 in second floor with a plinth area of 1608 sft and car parking measuring 80 sft in still floor of "Sri Santhi Land Mark" along with site measuring 70.777 Sq.yrds or 59.178 Sq.mts Plot Nos 14, 30, 100, 111, 112, 113, 114, 115, 115A covered by Survey No.s 10/1 & 10/1E1 of Madhavadhara Village, within thelimits of Greaer Visakha patnam Municipal Corporation, Visakha patnam in the Registered document bearing No. 1598/2013 of SRO Dwarakanagar within the limits and bounded as follows:

Boundaries of Flat :
East : Open to Sky
West : Gap & Flat No. 302
North: Open to Sky
South: Corridor and Flat No. 304

(By Order of Court)
PPS ASSOCIATES,
P MURALI GOPAL, Y SUJATHA, J.V.PREMA SAI, ADVOCATES,
D.NO.49-19-20, LALITHANAGAR,
VISAKHAPATNAM

నోటీసు
మహారాజశ్రీ ఎడిషనల్ ఫ్యామిలీ కోర్టు విశాఖపట్నం
FCOP No. 2163 / 2023

Between:
Smt. Vasupalli Kodanda . . . Petitioner
And:
Smt. Vasupalli Aruna & Others
. . . Respondents
Respondent No.3:
Jaganadh Tolu Bugha,
S/o. Satyam, Hindu, Naralavalasa Village, Nidigattu Panchayathi,
INS Kalinga, Bheemunipatnam
Visakhapatnam Dist.

పై వివరించిన పిటిషనర్‌పై కోర్టులో విడాకుల గురించి Respondent No.1 పై Petition వేయడంమైనది. యిందులో ప్రతివాది నెం.3 మీరు **30-4-2025 తేదీన ఉదయం 10-30 గంII** మీరు గాని మీ వకీలుగారితో గాని కోర్టుకు హాజరై మీ యొక్క అభియోగములు తెలుపవలెను. మీరు గాని పై తేదీన కోర్టుకు హాజరుకాని పక్షములో మీ పరోక్షమందు పై వాజ్యమును విమర్శన చేసి తీర్మాణించుట మగునని నిర్ణయించి మీపై కోర్టు వారు తగు నిర్ణయం తీసుకోగలరు.

Md.SOHEB,
Advocate, D.No. 36-40-69/1,
Main Road, Reddy Kancharapalem,
Visakhapatnm-530 008
Cell : 9440190706

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION OF ANDHRA PRADESH AT VIJAYAWADA
TR.A. NO. 6 OF 2024

Between:
1. Smt. Yerni Leela Krishnaveni
and another
...Petitioners/Opposite parties 2 & 3
Vs:
1. Goardhan Naryana Enclave Flat Owners Association,
Rep. by its Secretary,
Sri S Prabhakar Naidu and another
...Respondents/Complainant/ Opposite party No.1
To:
2. Smt. Sambangi Sridevi,
W/o. S. Ram Mohan,
R/o. Flat No.G-2, D.No.50-94-5,
Akshaya Enclave, Santhipuram,
Visakhapatnam - 530 016.

As per the orders of the State Commission in IA/319/2025 this notice is issued to you.

Please take notice that **Smt. Yerni Leela Krishnaveni** and another, filed an Petition i.e. TR.A/06/2024, **Seeking the Transfer of** CC/197/2012, on the file of the District Consumer Commission-I, Visakhapatnam. This petition is posted to **28-04-2025** for your appearance. You may appear either in person or through counsel along with your objections if any on the above date, failing which the state commission will proceed with the matter further in your absence.

(MANNE HARI BABU)
Counsel for Petitioner
Visakhapatnam.

BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION OF ANDHRA PRADESH AT VIJAYAWADA
R.P. NO. 68 OF 2024

Between:
1. Smt. Yerni Leela Krishnaveni
and another
... Petitioners/Opposite parties 2 & 3
Vs:
1. Goardhan Naryana Enclave Flat Owners Association,
Rep. by its Secretary,
Sri S Prabhakar Naidu and another
... Respondents/Complainant/ Opposite party No.1
To:
2. Smt. Sambangi Sridevi,
W/o. S. Ram Mohan,
R/o. Flat No.G-2, D.No.50-94-5,
Akshaya Enclave, Santhipuram,
Visakhapatnam - 530 016.

As per the orders of the State Commission in IA/318/2025 this notice is issued to you.

Please take notice that **Smt. Yerni Leela Krishnaveni** and another, filed an Petition i.e. R.P/68/2024 against the order in **I.A.No. 209 of 2024, in E.A. 17 of 2015** in CC/197/2012, on the file of the District Consumer Commission-I, Visakhapatnam. This petition is posted to **28-04-2025** for your appearance. You may appear either in person or through counsel along with your objections if any on the above date, failing which the state commission will proceed with the matter further in your absence.

(MANNE HARI BABU)
Counsel for Petitioner
Visakhapatnam.

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ చోడవరం IXth ADDITIONAL DISTRICT JUDGE వారి కోర్టులో
A.S. 417 / 2019

అప్పిలెంటు : వరదపురెడ్డి సన్యాశివరావు
రెస్పాండెంట్లు : వరదపురెడ్డి వెంకట నర్సయ్యనాయుడు వగైరాలు

టు:
6వ రెస్పాడెంటు: ఆదిరెడ్డి దేముడమ్మ,
భర్త అప్పలనాయుడు దేవరాపల్లి గ్రామం, దేవరాపల్లి మండలం అనకాపల్లి జిల్లా.

మీ మీద పై కోర్టులో అప్పిలెంటు మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఫైల్ **O.S.24/2015**రు దావాలో జారీ చేసిన డిక్రీ రద్దుపర్చుమని పైనెంబరున అపీలు దాఖలు చేయగా సదరు అపీలు తీర్మానం నిమిత్తం **తే 2025వ సంవత్సరం మే నెల 1వ తారీఖుని** వాయిదా అయ్యియున్నది. కావున పైనెంబరు అప్పీలులో మీకు ఎటువంటి అభ్యంతరంలు యున్నట్లు అయిన పై తెలిపిన తారీకున పైకోర్టులో **ఉదయం గం. 10-30 నిIIలుకు** మీరు గాని మీ తరపున మీ ప్లీడర్‌గారు గాని హాజరుఅయ్యి మీ అభ్యంతరంను తెలియ జేయవలెను. లేని ఎడల గౌరవనీయ కోర్టు వారి పరోక్షమున పై నెంబరు అప్పీలును తీర్మాణించడం అగుననని యిందుమూలంగా తెలియ చేయడమైనది.

చోడవరం
తే:12-04-25

K.DAVID,
Advocate,
Main Road,
Chodavaram
Cell : 9440011699

పని ప్రదేశంలోనే ఆటాపాటా!

తల్లిదండ్రులు పనిచేసే చోట, మట్టిదిబ్బల్లో వలస కూలీల చిన్నారులు

- వలస జీవుల కుటుంబాల్లోని చిన్నారుల దీనస్థితి
- ఆలనా, పాలనా లేక తల్లిదండ్రుల వెంటే
- అమ్మానాన్నలు పనిచేసే చోటే ఆవాసం
- మండుటెండల్లో మట్టిదిబ్బల్లో సంచారం

ప్రజాశక్తి -గాజువాక : పొట్టకూటి కోసం వలస వచ్చిన కూలీల కుటుంబాల్లోని చిన్నారుల పరిస్థితి దయనీయంగా ఉంది. కుటుంబపోషణకు తల్లిదండ్రులు తప్పనిసరై గ్రామాలకు దూరంగా వలస వచ్చి పనిచేయక తప్పని పరిస్థితి ఉంటే, వారి పిల్లలకు సొంతూళ్లలో ఆలనాపాలనా చూసేవారు లేక తల్లిదండ్రుల వెంటే పని ప్రదేశానికి వారూ వలస వచ్చే దుస్థితి. ఇక్కడ కూడా అమ్మానాన్నలు ఎక్కడ పనిచేస్తే, అక్కడే మట్టిదిబ్బల్లో మండుటెండల్లో ఆటలాడుకుంటూ ఉండక తప్పని స్థితి. గాజువాక ఆటోనగర్ ప్రాంతానికి ప్రకాశం జిల్లా నుంచి వలస వచ్చే ఐదు కుటుంబాల్లోని పసిపిల్లలు, చిన్నారుల పరిస్థితి చూస్తే హృదయం కలుక్కుమనక మానదు.

గాజువాక ఆటోనగర్ ప్రాంతంలో భవన నిర్మాణ పనుల్లో పునాదులు తీసేందుకు మట్టి పనిచేసే వలసకూలీల కుటుంబాలకు చెందిన ఐదు జంటలు వచ్చాయి. ఆటోనగర్‌లోని కంపెనీ వద్ద పరదాల గుడారంలోనివాసముంటూ, పగలంగా మట్టి పనిచేస్తూ రాత్రికి మళ్లీ అక్కడకు చేరిపోయారు. ఇలా వలస వచ్చిన కుటుంబాల్లోని పిల్లల ఆలనాపాలనా చూసే దిక్కు సొంతూళ్లలో లేకపోవడంతో, వారితోపాటు పనిచోటుకు చంటిబిడ్డలు, చిన్నారులను తీసుకొచ్చారు. ఇక్కడ కూడా పిల్లలను చూసే దిక్కు లేకపోవడంతో, తల్లిదండ్రులు గోతుల్లోదిగి మట్టిపునాదులు తవ్వుతుంటే, ఆ మట్టిదిబ్బలపై వీరు ఆడుతూ కనిపించారు. కండలను కరిగించి మట్టి తవ్వకం తప్ప, మరోపని చేతకాని వీరు ఆడామగా తేడా లేకుండా వందల కిలోమీటర్లు దాటి మట్టిపనికి ఇక్కడకు రాగా, వారి వెంటే పిల్లలనూ తీసుకొచ్చారు. అందరి పిల్లలలాగా ఇళ్లల్లో ఆడుకునే స్వేచ్ఛ వీరికి లేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తల్లిదండ్రులు మట్టిపనిచేస్తే, అక్కడే వారి పిల్లలకు పనిప్రదేశమే ఆటస్థలం. పనిచేసే చోట చిన్న పిల్లలకు కనీసం నీడ కల్పించే స్థితి కూడా లేకపోవడంతో తల్లిదండ్రులతో పాటు వారు ఎండలోనే మగ్గిపోతున్నారు.

ప్రకాశం జిల్లా మార్కాపురం, గిద్దలూరు, గుంటూరు జిల్లా గురజాల ప్రాంతానికి చెందిన ఐదు జంటలు ఆటోనగర్‌లో పనికి వచ్చారు. ప్రకాశం జిల్లా, మార్కాపురం సుబ్బమ్మ, అప్పారావు దంపతులతో మాట్లాడగా, తమ స్వస్థలంలో తాముచేసే మట్టిపనికి తక్కువ కూలీ ఉంటుందని, అందుకే ఎక్కడ పని దొరికితే అక్కడికి ఇంటిల్లిపాది వలస వెళతామన్నారు. పునాదిగొయ్యిల తవ్వడం, కాంక్రీట్ పనులు చేస్తామని,తమ పిల్లలను చూసే వారు లేకపోవడంతో, ఇలా తమ వెంట తీసుకొచ్చేశామన్నారు అప్పారావు, పుణ్యవతి అనే మరో దంపతులదీ ఇదే పరిస్థితి.వేసవి సీజన్ పొడుగునా ఇలా పనులు చేస్తామని, తర్వాత సొంతూళ్లకు వెళ్లిపోతామని అంటున్నారు.

ఉపాధి హామీ చట్టాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఇలా ఎన్నో ఉన్నప్పటికీ, వలసకూలీలకు ఏటా ఇలాగే దూరప్రాంతాలకు పిల్లాపాపలతో ఇంటిల్లిపాది వెళ్లక తప్పని పరిస్థితి ఉండడం విశేషం.

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వివాహిత అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటన ఎంవిపి.పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం మబుగాం గ్రామానికి చెందిన కల్పనకు అదే జిల్లాలోని కోటబొమ్మాళి మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన శిమ్మా రాంబాబుతో 2022లో వివాహం జరిగింది. ఉద్యోగ నిమిత్తం రాంబాబు తన భార్యతో కలిసి రెండు నెలల క్రితం విశాఖలోని చైతన్య నగర్‌కు వచ్చి నారాయణ రెసిడెన్సీలో అద్దెకు ఉంటున్నాడు. ఈ నెల 11న రాత్రి 8.30 గంటల సమయంలో కల్పన ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుంది. ఈ విషయమై అపార్టుమెంట్ వాసులు కల్పన భర్తకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతురాలి తండ్రి ధర్మాన భాస్కరరావు కల్పన భర్త రాంబాబుపైనా, ఆయన తల్లిదండ్రులపైనా అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎంవిపి.పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కల్పన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు.

హయ్యర్ పెన్షన్‌పై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకరరావు

ప్రజాశక్తి -మాధవధార : ఎన్ఎడిలోని హష్మీ భవనంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నెలవారీ సమావేశాన్ని జింక్ భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా షబ్దర్ హష్మీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు అరుణ్ జీ పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం కళాకారుడు, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ, తన రచనలు, వీధి నాటికలు ద్వారా ప్రజలకు, కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పెన్షనర్ల సమస్యలపై మాట్లాడుతూ, హయ్యర్ పెన్షన్‌ను అన్ని సంస్థలు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ, హయ్యర్ పెన్షన్‌ను తిరస్కరించిన సంస్థలపై న్యాయపోరాటానిక సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కనీస పెన్షన్‌పై యూ ట్యూబ్‌లు, ఇతర సామాజిక ప్రసార మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని, పెన్షనర్లంతా ఐక్యంగాఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారమౌతాయన్నారు. జిల్లా కోశాధికారి రామలింగేశ్వర రావు వందన సమర్పణ చేశారు.

14న భక్త ప్రహ్లాద నాటక ప్రదర్శన

ప్రజాశక్తి -మాధవధార : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన సాలగ్రామపురం, పోర్ట్‌క్వార్టర్స్‌లోని పోర్టు ఉద్యోగులు, పెన్షనర్ల విజ్ఞప్తి మేరకు ఈనెల 14న సీతారామ కల్యాణ మండపంలో భక్త ప్రహ్లాద పద్యనాటక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించే ప్రదర్శనకు సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, అడిషనల్ కమిషనర్ కింజరాపు ప్రభాకరరావు, రిటైర్డ్ జడ్జి గంట అప్పలనాయుడు, రిటైర్డ్ ఇంజనీర్ సరగడం సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ కనకారావు, డాక్ ఇన్స్పెక్టర్ ఎం అప్పలరాజు హాజరుకానున్నట్లు తెలియజేశారు.కళాకారులు కళా భిమానులు పోర్టు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

పౌష్టికాహార పక్షోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక తోటవీధి అంగన్వాడీ కేంద్రంలో శని వారం పౌష్టికాహార పక్షోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిశు అభివద్ధి పథకపు అధికారి జి జయదేవి, స్థానిక సిడిపిఒ శ్రీదేవి, సూపర్వైజర్ కె ప్రమీల, అంగన్వాడీ వర్కర్ కె వెంకటలక్ష్మి పాల్గొన్నారు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి -గోపాలపట్నం : భారతరత్న అంబేద్కర్ అందరివాడని, నేటి సామాజిక పరిస్థితుల్లో అంబేద్కర్ ఆశయసాధనకు సమిష్టిగా కృషి చేద్దామని స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ వి తిరుపతిరావు అన్నారు. శనివారం ఎన్ఎస్‌టిఎల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా 'ప్రభుత్వ విధానాలు – రాజ్యాంగం – రిజర్వేషన్లు' అనే అంశంపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, రక్షణ రంగ విభాగం, డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. చీలిపోయిన సమాజం ఐక్యం కానంత వరకు రక్షణ ఉండదన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం నేటి కర్తవ్యమన్నారు. ఉన్నంతలో ఎంతోకొంత సమాజానికి సేవ చేయాలన్నారు.

ఎయు ఫ్యాకల్టీ డాక్టర్ జి ప్రియాంక మాట్లాడుతూ అంటరానితనం, వివక్ష పూరిత సామాజిక పరిస్థితుల్లో మార్పునకు కృషిచేసి, అంబేద్కర్ అందరివాడ య్యాడన్నారు. ఎన్ఎస్‌టిఎల్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ అధ్యక్షులు, టెక్నికల్ ఆఫీసర్ సిహెచ్ శుభాకరరావు మాట్లాడుతూ అధ్యయనం ద్వారా సామాజిక మార్పునకు కృషి చేయాలని అంబేద్కర్ జీవితం చెబుతోందన్నారు. డిఫెన్స్ కోఆర్డినేషన్ చైర్మన్ రెడ్డి వెంకటరావు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, , సమాజంలో ఆత్మగౌరవంతో బతకడానికి అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల దోహదపడ్డాయన్నారు.. నేటి పాలకుల విధానాలు కారణంగా ఆధునిక దేవాలయాలుగా పిలవబడే ప్రభుత్వ రంగం నిర్వీర్యమౌతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రక్షణ ద్వారానే రిజర్వేషన్ల పరిరక్షణ సాధ్యమని, ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలుకు పోరాడవలసిన ఆవశ్యకత ఉన్నదన్నారు. కెవిపిఎస్ నాయకులు నాగన్నదొర అధ్యక్షత వహించిన సదస్సులో బుడుమూరు జగదీష్ స్వాగతం పలకగా, అరుణ్, సునీల్, రత్నరాజు, దీన్ అహ్మద్, శ్రీనివాస్ పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

సినీహబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి -భీమునిపట్నం : సినీ పరిశ్రమను తీసుకురావడం ద్వారా విశాఖను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అన్నారు. శనివారం జివిఎంసి నాలుగోవార్డు తిమ్మాపురంలోని ఫిల్మ్‌నగర్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ లో సినీ పరిశ్రమకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌ను విశాఖలో ఏర్పాటుచేసి, సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడే శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందన్నారు. తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేక మంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని ఎమ్మెల్యే గంటా మండిపడ్డారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షులుగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షునిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌ను ఉన్నతమైన క్లబ్‌గా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యం తో అధ్యక్షునిగా పోటీలో నిలిచానని తెలిపారు అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్లు విశాఖలో స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా

కెజిబివి అదనపు సౌకర్యాల ప్రారంభం

స్థానిక కెజిబివిలో రూ 34.80 లక్షలతో నిర్మించిన ప్రహరీ, రూ 41.60 లక్షలతో సమకూర్చిన సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్‌సి పిల్లి ప్రేమ ప్రసన్న వాణి, డిఇఒ ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఎపిసి చంద్ర శేఖర్, ఎంఇఒలు ఎం శివరాణి, జయప్రద, ప్రిన్సిపల్ గంగా కుమారి, ఎస్ఎంసి చైర్మన్ చందవరపు కుమార్, వైస్‌చైర్మన్ ఇంటి రమణమ్మ, పాల్గొన్నారు

కాలేజీ చదువు భవిష్యత్తుకు పునాది

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

వృక్ష విద్యాసంస్థలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి

ప్రజాశక్తి -మధురవాడ : చదువు, నూతన ఆవిష్కరణలపై కళాశాల రోజులలో పూర్తి సమయాన్ని యువత వినియోగించాలని, అదే భవిష్యతకు పునాది అవుతుందని కేంద్ర పౌర విమాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు అన్నారు. శనివారం కార్ షెడ్ కూడలి, అంతర్జాతీయ క్రికెట్ మైదానం చేరువలో శ్రీవృక్ష విద్యాసంస్థల జూనియర్ ఇంటర్ కళాశాల నూతన ప్రాంగణాన్ని ప్రారంభించారు.

ముఖ్యఅతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్ఐఎఫ్ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి తదితరులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు..కళాశాల అధినేత, డైరెక్టర్ బివి రమణమూర్తి దంపతులకు అభినందించారు. శ్రీవృక్ష విద్యాసంస్థల విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో 5,6 వార్డుల టిడిపి అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, నమ్మి రమణ, గరే గురునాథ్, కానూరు అచ్యుతరావు పాల్గొన్నారు.

బెట్టింగులకు పాల్పడితే కఠినచర్యలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆన్‌లైన్, ఆఫ్ లైన్ బెట్టింగ్‌లకు యువత బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు హెచ్చరించారు. ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ఆరిలోవ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగులపై సమాచారమిచ్చి సహకరించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

క్రికెట్ బెట్టింగులపై . ఆరిలోవ స్టేషన్ పరిధిలోని లాడ్జీలు, హోటళ్లలో ఇప్పటికే తనిఖీలు చేపట్టామని, . అనుమానిత ప్రదేశాల్లో నిఘా ఉంచినట్టు తెలిపారు. బెట్టింగ్‌లతో యువత భవిష్యత్ నాశనం అవ్వడమే కాకుండా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి, మంచి మర్యాదలు పోతాయన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడి యువత బలన్మరణాలకు పాల్పడిన ఘటనలు చూస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

ఫలించిన సిఐటియు పోరాటం

- సినర్జీస్ కార్మికుల వేతన సమస్య పరిష్కారానికి యాజమాన్యం హామీ

కంపెనీ మెయిన్‌గేటు వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులతో రాంబాబు

ప్రజాశక్తి- గాజువాక : సిఐటియు పోరాట ఫలితంగా దువ్వాడ విఎస్ఇజెడ్‌లోని సినర్జీస్ కార్మికుల బకాయి వేతనాలు, ఇతర సమస్యలు సమస్యలు పరిష్కారమయ్యాయి. ఐదు నెలల వేతన బకాయి, పది నెలల పిఎఫ్ సొమ్ములు, బోనస్ చెల్లింపులు, ఇతర సమస్యలపై రెండు రోజులుగా సినర్జీస్ ప్రధాన గేటు వద్ద బైఠాయించి, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. మండుటెండలో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేసిన కార్మికులు, శనివారం సినర్జీస్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.రాంబాబు ఆధ్వర్యంలో ఆందోళనను తీవ్రం చేసి ధర్నాకు ఉపక్రమించడంతో భారీ ఎత్తున మోహరించిన పోలీసులు అరెస్టులకు యత్నించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సినర్జీస్ యాజమాన్యం స్పందించింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్చలకు దిగొచ్చింది. సినర్జీస్ ఎండి శ్రీలత చర్చల్లో పాల్గొని, వేతన బకాయిలన్నీ ఆగస్టు నెలలోగా క్లియర్ చేస్తామని, పిఎఫ్ బకాయి సొమ్ములను చెల్లిస్తామని అంగీకరించారు. ఈ మేరకు ఒప్పందం కుదరడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ధర్నాలో జోన్ నాయకులు యువి రాజు, కంపెనీ యూనియన్ నాయకులు గోవింద శ్రీనివాస్, దాస్, బషీర్ పాల్గొన్నారు.

కోరాడ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఆనందపురం : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వేములవలసకు చెందిన భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు కుటుంబాన్ని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పరామర్శించారు. శనివారం వేములవలసలో నాగభూషణం చిన్న కర్మ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఆనందపురం ఎంపిపి మజ్జి శారదా ప్రియాంక, వైసిపి మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, కోరాడ సూర్యారావు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి- సీతమ్మధార : దళితుల అభివృద్ధికి ఎస్‌సి గెజిటెడ్ అధికారులు సహాయ సహకారాలు అందించాలని విశ్రాంత డిఎంహెచ్ఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పబ్లిక్ లైబ్రరీలో ఉత్తరాంధ్ర ఎస్సీ గెజిటెడ్ అధికారుల ఆత్మీయ సమావేశంలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎస్‌సి యువకులకు ప్రభుత్వ పథకాలు, దరఖాస్తు చేసుకునే విధానం పై అవగాహన లేక అసలైన పేదలెందరో పథకాలు అందుకోలేకపోతున్నారన్నారు. దీనిపై దళిత అధికారులు సెలవు రోజుల్లో గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. ఎపిఇ విజయానంద్‌మాట్లాడుతూ ఆగిపోయిన పథకాల అమలుకు ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం సంతోషకరమని, నిరుద్యోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎస్‌డిసి కె. జ్ఞానవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పురుషోత్తం, కె.సురేష్, బూసి వెంకటరావు, శంకరయ్య, రత్నప్రసాద్ పాల్గొన్నారు

శ్రీ విశ్వ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇంటర్ - 2025 ఫలితాలలో శ్రీ విశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తరాంధ్రలోనే అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని సంస్థ చైర్మన్ కెఎస్‌హెచ్ఆర్‌కె.ధర్మరాజు తెలిపారు. ఉత్తరాంధ్రలో మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకుగాను 9 మంది 465 మార్కులు సాధించారని, బైపిసి విభాగంలో 440 మార్కులకుగాను పలువురు విద్యార్థులు 435, 434, 433 మార్కులు సాధించారని వెల్లడించారు. ఎంపిసిలో 43 మంది 464 మార్కులకుపైగా, 146 మంది 460కిపైగా మార్కులు సాధించారని, 374 మంది 450కిపైగా మార్కులు సాధించారని, బైపిసిలో 430 మార్కులకుపైగా 15 మంది, 420 మార్కులకుపైగా 34 మంది సాధించారని తెలిపారు.

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకుగాను ముగ్గురు 989 మార్కులు, ముగ్గురు 988 మార్కులు సాధించారని, బైపిసిలో 1000 మార్కులకుగాను ఒక విద్యార్థి 984 మార్కులు సాధించారని తెలిపారు. ఎంపిసి విభాగంలో 94 మంది విద్యార్థులు 980కిపైగా మార్కులు, 484 మంది విద్యార్థులు 950కిపైగా మార్కులు సాధించారని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ డైరెక్టర్ సూర్యనారాయణ అభినందనలు తెలిపారు.

శ్రీరామానుజ విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన శ్రీరామానుజ విద్యార్థులు

ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ రామానుజ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఫలితాలు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. 32 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించారన్నారు. ముగ్గురు విద్యార్థులు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో శత శాతం మార్కులు సాధించారని, అదేవిధంగా గత మూడు సంవత్సరాలలో మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత పొంది 11 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ కోర్సును అభ్యసిస్తున్నారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఇంటర్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శివరామ దత్తాత్రేయ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా!

బి.వెంకటలక్ష్మి (967) జి.జ్యోత్స్న (954) బి.నేహా (935)

కెజిబివిలో 98శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కెజిబివిలో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాకుమారి శనివారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సెకెండియర్‌లో 35 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 34 మంది ఉత్తీర్ణులై, 98 శాతం ఫలితాలను సాధించారన్నారు. ఆరుగురు విద్యార్థులకు 900 పైబడి మార్కులు రాగా,బి వెంకటలక్ష్మి 967, జి.జ్యోత్స్న 954, బి నేహ 935 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో 33 మంది విద్యార్థులకు గాను 26 మంది ఉత్తీర్ణులై, 78 శాతం ఫలితాలను సాధించారన్నారు.

మైలపల్లి. త్రిలోచన (981) వైఅనిత, (976) పి దమరేష్, (929)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 79 శాతం ఉత్తీర్ణత

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పి రామ్‌ప్రసాద్ శని వారం తెలిపారు. గతేడాదితో పోలిస్తే 22 శాతం అదనంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్ గ్రూపుల నుంచి 112 మంది, వృత్తి విద్యా కోర్సుల నుంచి 185 మంది మొత్తంగా 297 మంది పరీక్ష రాయగా, వారిలో 234 మంది (79 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మొదటి ఏడాది జనరల్ 143 మంది, వృత్తి విద్యా కోర్సుల నుంచి 168 మంది మొత్తంగా 311 మంది పరీక్ష రాయగా,158 మంది (51 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కాలేజీలో మైలపల్లి త్రిలోచన (ఎంపిసి, 981), వై.అనిత (బైపిసి, 976), పి.దమరేష్(929 సిఇసి) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ రామ్‌ప్రసాద్ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ రామ్ ప్రసాద్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు

సెయింట్ ఆన్స్ విద్యార్థుల జయకేతనం

ములగాడ : ఇంటర్ ఫలితాల్లో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు విజయకేతనం ఎగరవేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ప్రియాంక పాండే 976, బైపిసిలో ప్రజ్ఞ పీతి మహంతికి 976, సిఎస్‌సిలో రూపా తనూజ 976 మార్కులతో కాలేజీ టాపర్స్‌గా నిలవగా, సిఇసి.లో రేణుకశ్రీ 937, ఎంపిహెచ్‌డబ్ల్యులో ఎల్.కీర్తి 968, ఎంఎల్‌టి.లో పి.యోగితకు 958 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపిసిలో నాగజ్యోతికి 470కి గాను 450, బైపిసిలో శ్రేయ పుయాత్‌కు 440కి గాను 432, సిఇసిలో జయశ్రీకి 500 గాను 445, ఎంపిహెచ్‌డబ్ల్యులో జి.దీపికకు 500 కుగాను 474 మార్కులు, సిఎస్‌సిలో కె.నవ్యకు 492 మార్కులు, ఎంఎల్‌టి.లో చంద్రకళకు 493 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఇంటర్ సెకెండియర్ ఫలితాలు జనరల్‌లో 81శాతం, ఫస్టియర్‌లో 73శాతం, ఒకేషనల్‌లో సెకెండియర్ 88శాతం, ఫస్టియర్‌లో 93శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ సిస్టర్ కెర్లిన్, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమకుమారి అభినందించారు

నేలతేరు కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

వసంత, హేమలత

ఆనందపురం : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని నేలతేరు కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు మంచి ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ ఎస్ లావణ్య తెలిపారు. ఇంటర్ సెకెండియర్‌లో ఎన్.వసంతకు 975 మార్కులతో విద్యాలయం టాపర్‌గా నిలవగా, కె.హేమలత (ఎంపిసి)958 మార్కులు సాధించింది. ఫస్టియర్‌లో ఎంఎల్. శ్రీయామిని452/470, ఎన్ .వావికి 432 /470 మార్కులు సాధించారు. కెజిబివిలో 900కు పైగా మార్కులను నలుగురు విద్యార్థులు సాధించారు.ప్రతిభ చూపిన విద్యార్థులను డిఇఒ ఎన్ ప్రేమ్‌కుమార్, ఎపిసి డాక్టర్ జె చంద్రశేఖర్, జిసిడిఒ ఖలీసా బేగం, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ లావణ్య అభినందించారు.

రవీంద్రభారతి విద్యార్థుల విజయదుందుభి

లోకేష్‌బాబు, సాయిబాబు

ఆనందపురం : ఆనందపురం రవీంద్ర భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. ఇంటర్ సెకెండియర్ ఫలితాల్లో కాలేజీకి చెందిన జె.లోకేష్ బాబు 986, ఆర్ .సాయిబాబు 983 మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. వీరిని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్ పుష్పగుచ్చాలతో అభినందించారు. నార్త్ ఆంధ్ర సిజిఎం జిఆర్.వసంత,కళాశాల డీన్ ఉమా మహేష్, ప్రిన్సిపల్ ఎన్.వెంకటరమణ అధ్యాపకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

ప్రజాశక్తి- పెందుర్తి: సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం 97వ వార్డు పరిధి సుజాత ''నగర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారానికో ప్రాంతంలో చొప్పున నెలలో నాలుగు చోట్ల ప్రజా దర్బార్లు నిర్వహించి, అక్కడి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. తమ పరిధి దాటిన సమస్యలను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. చెరువులు, గెడ్డలు,కాలువల ఆక్రమణలు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇతర వ్యక్తిగత సమస్యలపై 75 వినతులు వచ్చాయి.

'యాడ్ ఆన్' కోర్సుపై విద్యార్థులకు పరీక్ష

ప్రజాశక్తి- సీతమ్మధార డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఫైనాన్సియల్ డెరివేటివ్స్' అనే యాడ్‌ఆన్ కోర్సుపై శనివారం విద్యార్థులకు 200 బహుళ ఐచ్ఛిక ప్రశ్నలతో పరీక్ష నిర్వహించారు. అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని కోర్సు మెంటార్; రియాజ్ మహమ్మద్ తెలిపారు.

హర్షిణిని అభినందిస్తున్న వివేకానంద యాజమాన్యం

వేములవలస వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం : మండలం, వేములవలస బిపి కళ్లాలు రోడ్డులోని శ్రీ వివేకానంద ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకెండియర్ బైపిసిలో యు.గాయత్రి 986లతో కాలేజ్ టాపర్‌గా నిలవగా, ఎంపిసిలో ఎల్ మధుప్రియ 982, జి షర్మిల 977 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో కె శ్రీ హర్షిణి 464/470, ఎం రామలక్ష్మి 459, బి. తన్మయి 450 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ టి.పైడినాయుడు, డైరెక్టర్ బి. ఈశ్వరరావు ప్రిన్సిపల్ ఎం.అప్పలరాజు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఫీజులతో కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యను అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యతోపాటు జెఇఇ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అందిస్తున్నామన్నారు.

హర్షిణి మహాలక్ష్మి తన్మయి

లంకపల్లి బుల్లయ్య కాలేజీలో...

సీతమ్మధార : ఇంటర్మీడియట్ ఫలితాలలో లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎన్ హరిణి 449, సత్య సంతోషి హర్షిణి 442, బైపిసి విభాగంలో రేష్మ ప్రియ 411, సిఇసి విభాగంలో సజియ 467 , ఎంఇసి విభాగంలో డిఎస్ సిద్ధార్థ వదన్ 412 మార్కులు సాధించారు.

సెకెండియర్ ఇంటర్‌లో ఎంపిసి విద్యార్థిని పి సౌందర్య 981, కె.జ్యోత్స్న, జి.లక్ష్మి చెరో 980 మార్కులు సాధించగా, బైపిసిలో ఎస్. కావ్యశ్రీ 951, ఎస్ హేమంత్ ఈశ్వరి 950, ఎం.ఆశా దివ్య 926 మార్కులు సాధించారు. ప్రతిభచూపిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. మధుకుమార్, ప్రిన్సిపల్ కె.సోమేశ్వరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

అంబేద్కర్ గురుకులంలో 86.48 శాతం ఉత్తీర్ణత

ఆరిలోవ : శ్రీకృష్ణాపురం డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 86.48 శాతం, ప్రథమ సంవత్సరంలో 71.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. ఇంటర్ సెకెండియర్ ఎంపిసి విద్యార్థి టి.రాజేష్ 945 మార్కులతో టాపర్‌గా నిలవగా, బైపిసి విద్యార్థి విశాల్ రాజు 957 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సరళీకరణ విధానాలతో వ్యవసాయ రంగం నాశనం

ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

నూతన ఆర్థిక, సరళీకరణ విధానాలతో వ్యవసాయ రంగం నాశనమైందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ అన్నారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవన ఆవరణలో ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అధ్యక్షతన ఆలిండియా కిషన్ సభ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం రాత్రి నిర్వహించారు. సంఘ ఆవరణలో రైతు సంఘ జెండాను ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను ఆయన చేతుల మీదుగా సాల్వాలతో సత్కరించారు. అనంతరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆలిండియా కిసాన్ సభ 1936లో స్వాతంత్ర్య పోరాటంలో ఏర్పాటైందని చెప్పారు. బ్రిటిష్ వాళ్ళు దేశం విడిచి పోవాలని జమీందారుల పాలనలో ఉన్న భూములను రైతులకు పట్టాలిచ్చి సామాజిక న్యాయం కావాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత వాటర్ ప్రాజెక్టులు నిర్మించగా హరిత విప్లవం పేరు మీద పంట దిగుబడులు పెరిగాయని చెప్పారు. 1991 నుంచి నూతన ఆర్థిక విధానాలు ప్రభుత్వం చేపట్టి వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరలు చట్టం చేస్తారని, స్వామినాథన్ కమిషన్ సిఫారులు అమలు జరుపుతారని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వ 11 సంవత్సరాల కాలంలో కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయాన్ని నష్టాల పాలు చేశారని విమర్శించారు. రైతు సమస్యలపై ఢిల్లీలో 13 నెలల పోరాటాన్ని పట్టించుకోకుండా, రైతాంగానికి హాని కలిగించే విధంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు గండి నాయినిబాబు, కాండ్రేగుల రామ సదాశివరావు, బుద్ధ రంగారావు, ఎస్ శివ బాబునాయుడు ఆడారి శివ అప్పలనాయుడు, కర్రి అప్పలనాయుడు, ఎస్.రామునాయుడు, పి.పారు నాయుడు, వెలగా రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను సన్మానిస్తున్న రైతు సంఘం నేతలు సూర్యనారాయణ, అప్పారావు తదితరులు

అనకాపల్లిలో విరిగి పడిన విద్యుత్ స్తంభం

విరిగిన విద్యుత్ స్తంభాలు

- తప్పిన ప్రమాదాలు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లిలో ఈదురు గాలులతో అధిక మొత్తంలో విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. నేలకొరిగిన చెట్లు వైర్లపై పడటంతో స్తంభాలు పడిపోయాయి. చాలా చోట్ల త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ప్రధానంగా లక్ష్మీదేవి పేట పాత్రుని కాలనీలో రెండు స్తంభాలు విరిగి పోయాయి. రోడ్లకు అడ్డంగా పడిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎవరు బయట లేకపోవడంతో ప్రాణాలకు ముప్పు తప్పింది. ఓ ఇంటిపై పడి ప్రహరి గోడ విరిగి నష్టం వాటిల్లింది.

రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి- కశింకోట

మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధి నరసింగపల్లి సబ్ స్టేషన్లో విద్యుత్ పనులు కారణంగా సోమవారం ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కశింకోట ఈఈ రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె.తుని, ఎన్జి పాలెం, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, గొల్లగుంట, జి. భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకవానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఈఈ కోరారు.

పిల్లల కోసం సమయం కేటాయించాలి

ప్రజాశక్తి-సబ్బవరం : పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే తల్లిదండ్రులు వారి పిల్లల కోసం తమ సమయాన్ని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభా విద్యాలయంలో శనివారం జరిగిన లిటిల్ అచీవర్స్ డేకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎన్నో కలలు కని విద్యార్థులను చదువులు చదివిస్తారని తెలిపారు. అయితే వారికి మంచి అలవాట్లు, సత్ప్రవర్తన పొందడానికి తమ సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అందువలన ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు తిలకించి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో పలు స్టాల్స్ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్, పాఠశాల డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్, ప్రధానోపాధ్యాయురాలు కనకమహాలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదిరెడ్డి రమణ

పిల్లల కోసం ఏర్పాట్లు సంతృప్తికరం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో బాలల హక్కులు, వారి సంక్షేమానికి దేవస్థానం అధికారులు ప్రాధాన్యత కల్పించడం సంతృప్తికరంగా ఉందని ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. సీతారాం కుటుంబ సమేతంగా శనివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వాహణాధికారి రాంబాబు సిబ్బంది మురళీలతో కలసి పరిశీలించారు. క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన తల్లి పాలు పెట్టే ప్రత్యేక కేంద్రాలు, చంటి పిల్లలతో వచ్చే తల్లిదండ్రులకు, విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్లు, పిల్లలకు వేడి పాలు, బిస్కెట్లు పంపిణీని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో బాలల హక్కులు,వారి సంక్షేమానికి సంబంధిత చట్టాలు, ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన బ్యానర్లు ఏర్పాటును పరిశించారు. వికలాంగ పిల్లలకు సమకూర్చిన ట్రై సైకిళ్ళు, ప్రత్యేక మెడికల్ క్యాంపులను పరిశీలించారు.

పాడి రైతులకు శనగపప్పు అందజేత

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు శనివారం డెయిరీ మేనేజర్ కె శేషు చేతుల మీదుగా శనగపప్పును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ తేదీన చూడమాంబిక అమ్మవారి పండగ సందర్భంగా పాడి రైతులకు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో డెయిరీ యాజమాన్యం ముందుకు వచ్చిందని తెలిపారు. 42 మంది పాడి రైతులకు ఒక్కొక్కరికీ రెండు కేజీలు చొప్పున శనగపప్పు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాడి రైతులు ధర్మిరెడ్డి కిషోర్, డి రాము, రెడ్డి చిన్న రాము, డి నాయుడు, బి అప్పలనాయుడు, లక్ష్మీ, ధనలక్ష్మి, సత్యం, సన్నిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట

స్థానిక రాజీవ్ గాంధీ ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులకు హాజరవుతున్న సుమారు 130 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.ఉమా శంకర్ మాట్లాడుతూ పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు సన్నద్ధానికి సూచనలు చేసారు. వచ్చే వారం నుంచి కళాశాలలోని అనుభవజ్ఞులు అయిన అధ్యాపకులతో ఇంజనీరింగ్లో గల వివిధ బ్రాంచిల గురించి, వివిధ ఉద్యోగ అవకాశాల గుర్చి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులు రాబోవు 15 రోజులు కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ర్యాంకు సాధించటం ద్వారా మంచి బ్రాంచిలో అడ్మిషన్ వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కర్రి శివ, విభాగాధిపతులు గణేష్, రమణకుమార్లు, ఆఫీసు సూపరింటెండెంట్ కె.శివరామ్ పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

స్వల్ప గాయాలతో బయటపడ్డ కుటుంబం

కారు ఢీకొనడంతో విరిగి పడిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలో గల కెబి రోడ్డులో దిబ్బిడి గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. బుచ్చయ్యపేటకు చెందిన పాతాళ చిరంజీవి కుటుంబ సమేతంగా మంగళాపురం వివాహ వేడుకకు కారులో వెళ్లి స్వగ్రామం తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు అతివేగంతో వచ్చి అదుపు తప్పి చర్చి వద్ద నూతనంగా వేసిన విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చిరంజీవితో పాటు మరో ఇద్దరు వారి కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుపై పడింది. ఈసమయంలో వాహనాలు గాని ప్రజలు లేక పెను ప్రమాదం తప్పింది. ఈ రోడ్డులో నిత్యం వాహనాల సంచారం రాకపోకలు సాగించే ప్రజలు ఎక్కువగా సంచరిస్తూ ఉంటారు. కారు ఢీకొట్టడంతో స్తంభం ఒక్కసారిగా రోడ్డు మధ్యలో పడిపోయింది. ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని పలువురు వాపోయారు. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : శ్రీనూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా శనివారం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీగౌరీ అన్నమయ్య కోలాట బృందం ఎన్. రామ బుజ్జి, ఎస్.లక్ష్మి, బి.రమాదేవి, గాజువాక, నత్య దీపిక కూచిపూడి అకాడమీ ఎల్.ఇంద్రాణి నరేంద్ర విశాఖపట్నం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు (గవరపాలెం గౌరీ పరమేశ్వరుల కమిటీ చైర్మన్), బుద్ధ అప్పారావు (రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపల్), విల్లూరి హరికృష్ణ (గవర కార్పొరేషన్ డైరెక్టర్), పొలిమేర నాయుడు (బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు), బొడ్డేడ నాగేశ్వరరావు, నూకాంబిక దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్లబాబు), ధర్మకర్త మారిశెట్టి శంకర్రావు, నిర్వాహకులు తిమ్మపాత్రుని చక్రవర్తి, సకల గోవిందరావు, గండేపల్లి మురళి పాల్గొన్నారు.

కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల గవరపేట వీధి శివాలయం నుండి బొజ్జన్న కొండ వరకు రూ.20 లక్షలు ఎంపిపి నిధులతో సిసి రోడ్ వేయించడం జరుగుతుంది. ఈ పనులను శనివారం ఎంపీపీ గొర్లి సూరిబాబు పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్య కుమారి చంద్రశేఖర్, ఎంపీటీసీలు పంచదారల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి కొండలరావు (చంటి) వార్డ్ మెంబర్లు వెలగా నూకరత్నం మోది నాయుడు, తర్రా సత్యా రావు, ఆడారి సూరిబాబు, పీలా బుజ్జి, పీలా విశ్వేశ్వర రావు, మరియు అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము

ప్రజాశక్తి-అచ్యుతాపురం

జిల్లాలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బకాయి పడిన వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని హరిపాలెం గ్రామంలో కాలువ పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో శనివారం ఉదయం ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలను ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిపాలెం గ్రామ గొల్లల కాలవలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పది వారాలుగా వేతనాలు చెల్లించలేదని, కూలీల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు. పనిచేసే చోట ఉపాధి కూలీలకు విశ్రాంతి తీసుకోవడానికి నీడ కల్పించాలన్నారు. ఉపాధి కూలీల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు కె.రామ సదాశివరావు, కె సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో కలిసి పనులు చేస్తున్న రాము

న్యాయమూర్తి శ్రీవిద్యను సత్కరిస్తున్న దృశ్యం

న్యాయమూర్తి శ్రీవిద్యకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి పదో అదనపు జిల్లా జడ్జి శ్రీవిద్యకు బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. బదిలీపై కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయమూర్తిగా ఆమె వెళ్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనకాపల్లి కోర్టులో పారదర్శకంగా న్యాయ సేవలు అందించినట్లు చెప్పారు. కోర్టు ప్రాంగణ నిర్మాణానికి సంబంధించి విశేష కృషి చేశారన్నారు. జడ్జ్ శ్రీవిద్య మాట్లాడుతూ అనకాపల్లి కోర్టులో న్యాయవాదుల నుంచి కక్షిదారుల సమస్య పరిష్కారానికి మంచి సహకారం లభించిందన్నారు. సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ధర్మారావు, రామకృష్ణ, రమేష్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార్, సెక్రటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పురాతన నాణేలు, స్టాంపులను పరిశీలిస్తున్న విద్యార్థులు

పురాతన నాణేలు, స్టాంపుల ప్రదర్శన

ప్రజాశక్తి-కసింకోట

స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో శనివారం పురాతన నాణేలు, స్టాంపులు సేకరణ కర్త ఎం.రాజాజీ ఆధ్వర్యాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బత్తుల అనురాధ మాట్లాడుతూ నేటి మారుతున్న సమాజంలో ఇలాంటి ప్రదర్శన విద్యార్థి దశలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందని చెప్పారు. ప్రపంచ చరిత్ర, సంస్కృతులపై విద్యార్థులకు అవగాహన కల్పించగలుగుతామని చెప్పారు. అనంతరం ఎం.రాజాజీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రూపానంద, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రమణాజీ

ప్రజాశక్తి-చోడవరం

ఏపీ ప్రైవేటు డిగ్రీ కాలేజీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జై రమణాజీ తెలిపారు. ప్రైవేటు డిగ్రీ కాలేజీల సమస్యలపై ఆయనకు వివరించినట్లు, దానిపై తమ సమస్యలను విద్యాశాఖ మంత్రితో దీష్టికి తీసుకువెళ్లాలని, సమస్యల పరిష్కారం పట్ల తన సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పినట్లు రమణాజీ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజా కుమార్ చౌదరి, ఫైనాన్స్ కార్యదర్శి పి రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న రమణాజీ తదితరులు

వైసిపి జిల్లా కార్యవర్గాలు నియామకం

ఉపాధ్యక్షులుగా పిఎస్.రాజు, కార్యదర్శిగా బంధం

అమర్‌నాథ్‌ను కలిసిన పిఎస్.రాజు, నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పరవాడ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గాల నియామకం జరిగింది. పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా పరవాడ జడ్పిటిసి పిఎస్.రాజు, కార్యదర్శిగా పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావును నియమించారు. ఈ మేరకు వారు విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్‌ను పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమను ఈ పదవుల్లో నియమించినందుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీకి అండదండగా నిలబడాలని కష్టపడి పనిచేసి ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేయాలని ఈ సందర్భంగా అమర్‌నాథ్ సూచించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు కోన రామారావు, నాయకులు వెన్నెల సన్యాసిరావు, చుక్క రాము నాయుడు, బొడ్డపు చిన్నారావు, పైల సత్తిబాబు (బొబ్బిలి), మొల్లి వెంకట్, పైల హరీష్, జాబ్ దాస్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాసు

అచ్యుతాపురం : వైయస్సార్ పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లవరం గ్రామ సర్పంచ్ పిన్నమరాజు వాసును నియమిస్తూ అధిష్ఠానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వాసు పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పార్టీకి సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని చెప్పారు. తనను పార్టీ కార్యదర్శి గా నియమించినందుకు పార్టీ జిల్లా నాయకులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పిన్నమరాజు వాసు

అంబేద్కర్ భవనానికి స్థలం మంజూరు చేయాలి

ప్రజాశక్తి-పరవాడ : మండల కేంద్రం పరవాడలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనం నిర్మాణానికి, అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు ఏర్పాటుకు స్థలాలు మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుకు శుక్రవారం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిశారు. మండలంలోని ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఎన్టీపిసి, ఫార్మాసిటీ పరిశ్రమలలో ఉద్యోగ ఉపాధి కల్పించాలని, దళిత గ్రామాల్లో మౌలిక సదుపాయములు, సామాజిక భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన నిధులను దళిత గ్రామాల్లోనే అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. దళితులకు చెందిన భూములు 22ఎ నుంచి తొలగించి దళితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పరవాడ మండలం దళిత నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎండి రాజు, నాయకులు ఈరుగుల లక్ష్మీప్రసాద్, శివలంక నరసింగరావు, కణితి చిన సోమేశ్వరరావు, సమ్మంగి సోమేశ్వరరావు, ఎన్వీ సోమరాజు, జె.ప్రేమ్ కుమార్, ఈతపాక అప్పలరాజు, ఈతలపాక నూకరాజు, జె.మధు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-అనకాపల్లి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ తుమ్మపాలలో మా సంక్షేమ సేవా సంఘం, దళిత సంఘాలు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోంది. శనివారం గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు సందర్శించి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి ఈ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినందుకు సంఘ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు. 14న తుమ్మపాల గ్రామం ఇందిరానగర్ మెయిన్ రోడ్ సెంటర్లో సమావేశం ఏర్పాటు చేసి క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విల్లూరు సూర్యకుమారి చంద్రశేఖర్, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు, పన్నీరు కొండలరావు (చంటి), ఆడారి సూరిబాబు, వార్డ్ మెంబర్లు తర్రా సత్యా రావు, వెలగా మోది నాయుడు, కొత్త పల్లి జయరాజు , కొత్తపల్లి చిరంజీవి, దిమ్మల అర్జున్ రావు, లంబా విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రేపు పబ్లిక్ గ్రీవెన్స్ రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి -అనకాపల్లి

ఏప్రిల్ 14వ తేదీన సోమవారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించినందున ఆ రోజు నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-కశింకోట

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. మండలంలోని తాళ్ళపాలెం పంచాయతీలో అంగన్వాడీ కేంద్రం-2 వద్ద పోషణ పక్వాడ్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1000 రోజుల పోషక విలువ కలిగిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు ఆకుకూరలు వండుకొని తినాలని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత, చేతులు శుభ్రపరచుకునే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే.ధనలక్ష్మి, పి.బొర్రమ్మ, ఎం.అమ్మాజీ, ఈవి.రామలక్ష్మి, మినీ కార్యకర్తలు సత్యవతి, ఉమామహేశ్వరి, గర్భిణులు బాలింతలు, ఏడు నుంచి మూడు సంవత్సరాలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

16 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని బేతపూడి గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చోడవరం ఎక్సైజ్ సీఐ కెవి పాపునాయుడు ఆధ్వర్యంలో శనివారం ఎక్సైజ్ సిబ్బంది నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 16 లీటర్ల నాటు సారా కలిగి ఉన్న బేతపూడి గ్రామానికి చెందిన ఉగ్గిన శివను అరెస్టు చేసి చోడవరం కోర్టుకు తరలించారు. ఆయన నుండి నాటు సారా స్వాధీనం చేసుకున్నారు.

సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు

ప్రజాశక్తి-దేవరాపల్లి

: మండలంలోని వాలాబు గిరిజన గ్రామంలో సికిల్ సెల్ ఎనీమియా వైద్య పరీక్షలను శనివారం నిర్వహించారు. దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఈ.పూజ్య మేఘన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పూజ్య మేఘన మాట్లాడుతూ సికిల్ సెల్ డిసీజ్ అనేది ఎర్ర రక్త కణాలలో ఆక్సిజన్‌ను మోసుకెళ్లే ప్రోటీన్ అయిన హిమోగ్లోబిన్‌ను ప్రభావితం చేసే వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహమని చెప్పారు. ఇది తల్లిదండ్రుల నుండి పిల్లలకు జన్యువుల ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ పుష్పరాజు, ఎంఎల్‌హెచ్‌పీలు భార్గవి, మీనా, హేమలత, ఏఎన్ఎం విజయ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనపరచిన నక్కపల్లిలో పలు కాలేజిల విద్యార్థులు

భవాని

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి గురుకులం రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ సువర్ణ కుమారి తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 95 శాతం, ద్వితీయ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. గోరింట సిరి స్పందన -956 (ఎంపీసీ , ఇంటర్ ద్వితీయ సంవత్సరం), జార్త శ్రీ - 895, పి. ప్రేమాన్విత -954 (బైపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం), కే దివ్యశ్రీ - 925, సి హెచ్ సరస్వతి - 455 (ఎంపీసీ ప్రథమ సంవత్సరం), టీ దుర్గ - 433, జి మహిమ - 430 (బైపీసీ ప్రథమ సంవత్సరం), డి రోహిణి - 429 టాపర్ లుగా నిలిచినట్లు తెలిపారు.

నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాలయం ప్రత్యేక అధికారి షేక్ షలీమా తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 26 మంది పరీక్షలు రాయగా 22 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం సంబంధించి 30 మంది పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పాయకరావుపేట మండలం రాజవరం గ్రామానికి చెందిన పి.భవాని (బైపీసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం) 982 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందన్నారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 48 శాతం, ద్వితీయ సంవత్సరం 85 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. అర్జిల్లి శ్రావణి - 961 (ఎంపీసీ ద్వితీయ సంవత్సరం), నమ్మి జానకి - 944(బైపీసీ) బొంది దావీదు - 875 (సిఇసి) కారే గాయత్రి - 788 (హెచ్ ఇ సి), ఎలమంచిలి శశాంక్- 445 (ఎంపీసీ), కోరుకొండ హేమని - 405 (బైపీసీ), బొంది దివ్య - 430 (సిఇసి), మనబాల మమత -414 (హెచ్ ఈ సి) టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

రావికమతం:మండలం మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు .ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులకు గాను 81 మంది ఉత్తీర్ణులయ్యారు. కవగుంట గ్రామానికి చెందిన రేణం మౌనిక బైపీసీ గ్రూపులో 1000కి 971 మార్కు సాధించిక కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో ఎంపీసీ గ్రూపులో జి. జోష్నా 1000 కు 970, తృతీయ స్థానంలో సీఈసీ గ్రూపులో సత్యవేణి 939 మార్కులు సాధించారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 90 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి గ్రూపులో సుప్రియ 440కి గాను 429 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ గ్రూపులో ఎం శ్రీలక్ష్మి 440, సీఈసీలో ప్రవల్లిక 459 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ కే. సత్య సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల చైర్మన్ కాశెట్టి రాజు మాట్లాడుతూ, జిల్లాలో మరుపాక ఆదర్శ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మండలం వేములపూడి ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్‌లో 56 మంది పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. రెండవ సంవత్సరం ఇంటర్‌లో 52 మంది పరీక్షలకు హాజరు కాగా 48 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎన్.శ్రీవిద్య(458), బైసీపీలో దివ్యశ్రీ(418), సీఈసీలో ఇ.మణిశ్రీ(456) మార్కులు సాధించారన్నారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో కె.లక్ష్మి(976), బైసీపీలో పీ.నందిని, కె.స్పందన(975), సీఈసీలో ఎ.గీత్వంవిక (778) అత్యధిక మార్కులు సాధించారన్నారు.

కొత్తకోట:ఇంటర్ ఫలితాల్లో రావికమతం మండలం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు, గర్ణికం కెజిబివి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలకు దీటుగా సత్తా చాటారు. ఏపీ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం 90మంది విద్యార్థులకు 83 మంది, ద్వితీయ సంవత్సరం 85 మందికి 81 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం. సాయి లక్షి (440),బైపీసీ గ్రూపులో ఆర్.సుప్రియ (429),సిఈసి గ్రూపులో ఆర్. ప్రవళిక, ద్వితీయ సంవత్సరం ఎం పి సి గ్రూపులో జి. జోష్ణ (970), ఆర్.మౌనిక బైపీసీ గ్రూపులో (971),సిఈసిలో ఆర్.సత్యవేణి (939) మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ సత్యసునీల్ తెలిపారు.

గర్ణికం కెజిబివిలో మెదటి సంవత్సరం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31మంది, ద్వితీయ సంవత్సరం 35మంది విద్యార్థులకు 30మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కొత్తకోట కళాశాలలో మెదటి సంవత్సరం 77మందికి 23మంది, ద్వితీయ సంవత్సరం 107మందికి 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారని, అలాగే ఒకేషనల్ గ్రూపులో మెదటి సంవత్సరం 18మందికి 9మంది, ద్వితీయ సంవత్సరం 24మందికి 15మంది పాస్ అయ్యారు. వీరిలో మొదటి సంవత్సరం హెచ్ ఈ సి గ్రూపులో వైశ్నవి (447), ఒకేషనల్ రామరాజు (461), సిఈసి లో ప్రవళిక దేవి (429), బైపీసీ లో హేమ (367)మార్కులు సాధించారు. రెండో సంవత్సరం ఒకేషనల్ గ్రూపులో జి.శ్రీను (941),బైపీసీలో జానకి (863), ఎంపిసిలో రవి చందు (867),హెచ్ఈసిలో హారిక 947, సిఈసిలో మౌనిక (672)మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు.

చీడికాడ: ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలం కేంద్రంలో ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 44 మందికి గాను 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 1000 మార్కులకు గాను 946 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు 967 మార్కులు సాధించినట్లు విలేకరులకు తెలియజేశారు.

కె.కోటపాడు:ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కె.కోటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 36 మంది ఉత్తీర్ణులుకాగా, ద్వితీయ సంవత్సరంలో 57 మందికి రాయిగా 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బైపీసీ గ్రూపులో హాసిని 959 మార్కులు, సిఇసిలో మామిడి పద్మ 910 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ద్వితీయ ఇంటర్ పరీక్షలకు 79 మంది హాజరుకాగా 71 మంది (90 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.మురళీధర్ తెలిపారు. ఒకేషనల్ గ్రూపులకు చెందిన 170 మందికి 150 మంది (88శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్‌గా ద్వితీయ ఇంటర్‌లో 249 మందికి 221 మంది (88శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బైపిసిలో కె.జయశ్రీ 943/1000 మార్కులు, ఒకేషనల్ ఎంపిహెచ్‌డబ్ల్యు గ్రూపులో పి.శ్రావణి 959 మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రథమ ఇంటర్‌లో జనరల్ గ్రూపుల్లో 67 మందికి 47 మంది (70 శాతం), ఒకేషనల్ గ్రూపుల్లో 173 మందికి 134 మంది (72శాతం), ఓవరాల్‌గా 240 మందికి 171 (71శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బైపిసిలో ఎస్ రోహిణి 410/440 మార్కులు, ఒకేషనల్‌లో జి.లావణ్య 485/500 మార్కులు సాధించినట్లు చెప్పారు.

బాలయోగి గురుకులంలో ద్వితీయ ఇంటర్‌లో 16 మంది పరీక్షలకు హాజరు కాగా 16 మంది శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ తెలిపారు. ప్రథమ ఇంటర్‌లో 33 మందికి 31 మంది (94శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రథమ ఎంఇసిలో యలమల లోకేష్ 456/500 మార్కులు, సిఇసిలో జి.ఆదిత్య 429/500 మార్కులు, ద్వితీయ సిఈసిలో కొటాన జగదీష్ 915/1000 మార్కులు, ఎంఈసిలో సారికి జస్వంత్ 836/1000 మార్కులు బి.ఆకాశ రాజ్ 836 మార్కులు సాధించినట్లు తెలిపారు.

దేవరాపల్లి : ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికలు విద్యార్థినులు సత్తా చాటారు. ప్రథమ ఇంటర్ ఎంపిసిలో పరీక్షలకు 34 మంది హాజరు కాగా 29 మంది (85.29 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 23 మందికి 22 మంది (96 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్‌లో యాదగిరి నందిని 460 మార్కులు, ద్వితీయ ఇంటర్‌లో గండేపల్లి దివ్య 961 మార్కులు సాధించారు.

తెనుగుపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయం ప్రథమ ఇంటర్ ఎంపీసీ పరీక్షలకు 57 మంది హాజరుకాగా 54 మంది, ద్వితీయ ఎంపీసీలో 33 మందికి 21 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ బైపీసీ నుంచి 50 మందికి 49 మంది, ద్వితీయ బైపీసీ నుంచి 28 మందికి 21 మంది పాసయ్యారు.

దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో వెనుకబడ్డారు. ఈ కళాశాల నుంచి ప్రథమ ఇంటర్ బైపీసీలో 21 మందికి ఐదుగురు, ఎంపీసీలో 22 మందికి ఆరుగురు, హెచ్ఈసీలో 26 మందికి నలుగురు, సీఈసీలో 21 మందికి ఒకరు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకెండ్ ఇంటర్ బైపీసీలో 22 మందిలో ఎనిమిది మంది, ఎంపీసీలో 28 మందికి 12 మంది, హెచ్ఈసీలో 15 మందికి నలుగురు, సీఈసీలో 18 మందికి 13 మంది పాసయ్యారు. వృత్తి విద్యా కోర్సుల్లో ఫస్ట్ ఇంటర్‌లో 40 మందికి 13 మంది, సెకెండ్ ఇంటర్‌లో 26 మందికి ఆరుగురు ఉత్తీర్ణత సాధించారు.

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ద్వితీయ ఇంటర్‌లో 96.22 శాతం, ప్రథమ ఇంటర్‌లో 86.11 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ జి.గ్రేస్ తెలిపారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో వి.జాయసి 967 మార్కులు, ఎం.ఆమని 955 మార్కులు సాధించారు. వారిని ప్రిన్సిపల్ అభినందించారు.

మెరిసిన పలు కాలేజీల విద్యార్థులు

అనిత, దేవరాపల్లి | దివ్య, దేవరాపల్లి | గీత, దేవరాపల్లి | కల్పన,అనకాపల్లి | దీపిక,అనకాపల్లి | నాగవల్లి,అనకాపల్లి | కుమార్,అనకాపల్లి | హాసిని,కె.కోటపాడు | పద్మ,కె.కోటపాడు

రావికమతంలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రయివేటులో ఇంటర్ ఫలితాలిలా..

ఎఎంఎఎల్ కళాశాల ఉత్తమ ఫలితాలు

అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కళాశాల విద్యార్థులు ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారు. ఎంపీసీలో బి.భరత్ కిషోర్ 956 మార్కులు, బి.కల్పన 930 సాధించగా, బైపిసిలో బిపిఎన్.నాగవల్లి 923, సిఇసిలో సిహెచ్.పవిత్ర 730 మార్కులు సాధించారు. ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీలో కె.గీతిక 454/470 మార్కులు, వై.తేజ గణేష్ 444, బైపిసిలో ఎంటి మణిదీపిక 421/440 మార్కులు, జే.రమాదేవి సీఈసీలో 398 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ అనురాధ, అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ దాడి జగదీశ్వరరావు, ఆడారి సూర్యనారాయణమూర్తి, అధ్యాపకులు అభినందించారు.

జిల్లా ప్రథమ స్థానం సాధించిన సుప్రియ

అచ్యుతాపురం : ద్వితీయ ఇంటర్ ఫలితాలలో అచ్చుతాపురం కైట్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని పి.సుప్రియ 988 మార్కులు సాధించి అనకాపల్లి జిల్లాలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సుప్రియకు కళాశాల యాజమాన్యం రెడ్డి చిరంజీవి, రెడ్డి అప్పలనాయుడు, గణేష్ మిఠాయి తినిపించి అభినందించారు. ఈ కళాశాలకు చెందిన పి.హరిని 984 మార్కులు, ఎల్.శ్రావణి 978, జి.పూజిత 966, ఎం.ప్రవళిక 964, పి.నీలిమ 961 మార్కులు సాధించారు. ప్రథమ ఇంటర్‌లో వై.పూజిత 461 మార్కులతో అచ్చుతాపురం మండలం ప్రథమ స్థానం సాధించింది. ఎస్.శ్రీలేఖ 459, బి.కావ్యంజలి 475 మార్కులు సాధించారు. కార్యక్రమంలో వి ప్రసాద్, ఏ శంకరరావు పాల్గొన్నారు.

సత్తాచాటిన విద్యార్థులు

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలంలోని పలువురు విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. వడ్డాదికి చెందిన కోవెల రాజా, పద్మ కుమారుడు సాయి రోహిత్ ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో 978 మార్కులు సాధించి బుచ్చయ్యపేట మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. బుదిరెడ్లపాలెం గ్రామానికి చెందిన మోటూరి చిన్నం నాయుడు కుమార్తె అనూష ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో 973 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. వడ్డాదికి చెందిన కాకినాడ శేషు కుమార్తె ద్వితీయ ఇంటర్ బైపీసీలో 947 మార్కులు, అదట్రావు భాస్కరరావు కుమారుడు రామకృష్ణ ఎంపిసిలో 939 మార్కులు, ఆది రమేష్ కుమారుడు బాను రామతేజకు 922 మార్కులు, తురకలపూడికి చెందిన గంట్ల అప్పలనాయుడు కుమారుడు సాయికుమార్ ఎంపీసీలో 928 మార్కులు సాధించారు. వీరంతా వేర్వేరు ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్నారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థులు

శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తెలిపారు. తమ కళాశాల నుండి 15 మంది పైగా విద్యార్థులు 980 కంటే ఎక్కువ మార్కులు సాధించారని అయన తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో నగేష్ 464/470, జి.అనూష 460/470, కే.యామినీ జ్యోతిక 460, జి.లాస్య శ్రీ 460,బై.పి.సి నందు ఆర్. నాగ సూర్య భవ్య 429/440 సాధించినట్లు తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఎం.పి.సిలో ఎ.హర్షిత 988/1000, ఎస్ .మేఘన 986, బై.పి.సి నందు ఎమ్. సత్య అక్షయ 986/1000, సిహెచ్. పూర్ణ శివాని 984 ఉత్తమ ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కెనరసింహారావు, ప్రిన్సిపల్ వి.వి.ఎస్.బి భానుమూర్తి, అకడమిక్ ఇంచార్జి డి.శ్రీ లక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్టిఫికెట్‌ను ఇస్తున్న ఉన్నతాధికారులు

మహాలక్ష్మి నాయుడుకు గూగుల్ సర్టిఫికెట్ ప్రదానం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు గూగుల్ ఛాంపియన్ సర్టిఫికెట్‌ను రాష్ట్ర సమగ్ర శిక్ష, విద్యాశాఖ అధికారులు అంద జేశారు. శనివారం విజయవాడలో సాల్ట్ బిల్డింగ్‌లో జరిగిన ఆటిజం సపోర్టింగ్ సెంటర్స్ నేషనల్ అడ్వైజరీ కన్సల్టేషన్ వర్క్ షాప్‌లో భాగముగా సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఓ ఎస్ డి అండ్ డిప్యూటీ కలెక్టర్ ఆకుల వెంకటరమణ, సమగ్ర శిక్ష రాష్ట్ర ఏఎస్‌పిడి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర సహిత విద్యా సమన్వయకర్త అన్నపూర్ణ, విద్యా విభాగం అడ్వైజర్ రామ్ కమల్ మనోజ్, ఇంట లెక్చ్యువల్ వికలాంగుల శాఖ క్లినికల్ సైకాలాజి సీనియర్ ప్రొఫెసర్ సరోజ్ ఆర్య తదితరులు మహాలక్ష్మినాయుడుకి ధ్రువ పత్రం అందజేశారు. ఇటీవల గూగుల్ సంస్థ నిర్వహించిన గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ఛాంపియన్ సర్టిఫికెట్ డిజిటల్ లెర్నింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడంతో ఆ సంస్థ నిర్వహించిన పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ ధ్రువపత్రం బహుకరించారు. మహాలక్ష్మి నాయుడిని జిల్లా విద్యా శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

మాట్లాడుతున్న ఎడి చిట్టినాయుడు

పశుగ్రాస ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలో కేజె పురం గ్రామం సచివాలయంలో మాడుగుల పశు వైద్యశాల సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు అధ్యక్షతన సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పాడి, పశుగ్రాస ఉత్పత్తులపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంఘమిత్ర ఫార్వర్డ్ ప్రొడ్యూసర్ అండ్ గ్రోవెర్స్ కోఆపరేటివ్ సొసైటీ నుంచి ప్రెసిడెంట్ చిట్టమ్మ, వైస్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు నెంబర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఎఫ్‌పిఓలో మెంబర్లుగా జాయిన్ అవ్వడంతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. సభ్యులుగా జాయిన్ అవ్వడానికి ఆధార్ కార్డ్ జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్, నామిని బ్యాంక్ అకౌంట్ ఇవ్వాలన్నారు. ఇందుకు సంబంధిత సచివాలయంలో పశు సంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో అయ్యన్న పూజలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద సత్యనారాయాణ స్వామి ఆలయంలో పున్ణ కలశ ప్రతిష్ఠ మహోత్సవంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి, కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అనంతరం సత్యదేవుడుని దర్శించుకున్న కుటుంబ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో సుబ్బారావు, ఆలయ చైర్మన్ శెట్టి మోహన్, అన్నవరం ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణపై నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్:రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంటులో వక్ఫ్ బోర్డు సవరణ చట్టం చేసి దానిని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా, సిపిఐ నేత సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని బలవంతంగా పార్లమెంట్ లో ఆమోదింప చేసుకుని బిల్లును పాస్ చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్ బోర్డులో ముస్లిమేతరులను సభ్యులుగా చేయడం సరైన పద్ధతి కాదని అన్నారన్నారు.వక్ఫ్ బోర్డ్ సంబంధించి అనేకమంది భక్తులు, ఆనాటి పాలకులు దేవుడి ధూప దీప నైవేద్యాలకు ఆస్తులను దానం చేస్తే ఆ భూములను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ సంస్థలకు ధారాధత్వం చేసేందుకు పూను కోవడం తగదన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం బిల్లును వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్.కె రెహమాన్, సి.ఎన్ క్షేత్ర పాల్,పి. చంద్రశేఖర్, పడాల గోవింద్, పుష్ప, ఎఐఎస్ఎఫ్ నాయకులు యు. నాగరాజు, ఎస్.హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

పోలమాంబ జాతరకు ఏర్పాట్లు

మాట్లాడుతున్న గాయత్రి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ:ఈ నెల 15వ తేదీన పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం, అనువు పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి తెలిపారు. శనివారం ఉదయం పెదవాల్తేరులోని దేవస్థానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ ఉత్సవానికి లక్ష నుండి లక్షా యభై వేల మంది భక్తులు హాజరు కానున్నారని ఈ నేపథ్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖతోపాటు వివిధ ప్రభుత్వ విభాగాల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు ప్రకటించారు. వృద్ధులు, పిల్లలతోపాటు సామాన్య భక్తుల సౌకర్యార్థం అప్పుఘర్,ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవస్థానం వరకూ లెండి విద్యా సంస్థల సహకారంతో ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని 15న అనుపు పండుగ, 22న మారువారం, 26న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామని రానున్న సోమవారం రాత్రి 12గంటలకు అమ్మవారి తొలిపూజ అనంతరం దర్శనాలు మొదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఏయూ మైదానంలో కార్ల పార్కింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ, పిల్లలకు బిస్కట్స్ అందచేస్తామని తెలిపారు.ఫెస్టివల్ ఆఫీసర్గా దేవదాయ శాఖ సహాయ కమీషనర్ అన్నపూర్ణ వ్యవహారిస్తున్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు బైరెడ్డి పోతన్న రెడ్డి, గౌరురెడ్డి శ్రీనివాసరెడ్డి, అప్పల దాసురెడ్డి, ఆనందరెడ్డి దేవస్థానం అర్చకులు శ్రీనివాసచార్యులు, చక్రవర్తి, అప్పలాచార్యులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -అనంతగిరి:మద్దిగరువు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని జెడ్పిటిసి డి. గంగరాజు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. శనివారం మండలంలోని అనంతగిరి పంచాయతీ పరిధి మద్దిగరువు గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవికాలం కావడంతో కొండవాగుపై ఉన్న ఊట అట్టడుగు ఇంకిపోయిందని, దీనితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ఊట వర్షాకాలంలోనే నీరు ఊరుతుందని, వేసవికాలం అయితే పూర్తిగా ఇంకిపోతుందని తెలిపారు.తక్షణమే గ్రామంలో బోరు లేదా పైపులైన్ ద్వారా తాగునీటి సరఫరా చేయాలని కోరారు. పైపులైన్ ఊట వద్ద నిర్మించారని, వేసవికాలం కావడంతో తాగునీరు సరఫరా నిలిచి పోయిందని తక్షణమే ప్రభుత్వం శాశ్వత పరిష్కారం మార్గం చెప్పటాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్ నాగులు, ఉప సర్పంచ్ పి. అర్జున్, పీసా కమిటీ సభ్యులు ఎస్.ఆనంద్. గ్రామస్తులు దామోదర్, సుబ్బారావు, ధర్మనాయుడు. మహిళలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బడ్డు ఉత్సవం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఏజెన్సీలో సంప్రదాయ బద్ధంగా వస్తోన్న బడ్డులాగే సంస్కృతిలో గిరిజనులు సందడి చేశారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణ పరిధిలో పాత పాడేరు చావడి వద్ద శనివారం సాయంత్రం బడ్డులాగే క్రతువు ఘనంగా జరిగింది. పాత పాడేరులో ప్రతి ఏడాది చైత్రమాసంలో ఇటుకల పండుగను విభిన్నంగా ఆచరిస్తుంటారు. ఇందులో భాగంగా సేకరించిన తీగలతో తాడులా పెద్ద బడ్డును తయారుచేసి, దానికి మహిళలు పూజలు చేస్తారు. ప్రతి ఏటా ఇటుకల పండుగను పురస్కరించుకుని గ్రామంలో గ్రామస్తులంతా మహిళలు, పురుషులు వేరువేరు రోజుల్లో కలిసి బడ్డు లాగే ఆచారం ఎప్పటినుంచో వస్తోంది. ఈ క్రమంలో అక్కా చెల్లెలైన మహిళలు ఒకవైపు, వదినా మరదళ్ల మరోవైపు ఉంటూ ఆ బడ్డును లాగుతారు. అది ఎవరి వైపునకు లాకుంటే వాళ్లే విజయం సాధించినట్టుగా భావిస్తారు. ఈ సందర్భంగా మహిళలంతా దింసా నృత్యాలతో సందడి చేశారు. పురుషులంతా పెద్ద ఎత్తున గ్రామ చావడికి చేరుకుని బడ్డును లాగారు. ఇందులో అన్నదమ్ములు బావమరదులు వేరువేరు వర్గాలుగా విడిపోయి బడ్డును లాగారు హోరాహోరీగా పోటీ సాగింది.

భజన చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న భజన పోటీలు

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలో కస్పా జగన్నాథపురం గ్రామంలో బాలాంజనేయ స్వామి తీర్థం మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమరాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల ఆంజనేయస్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బయట భజన పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలకి జిల్లా నుండి సుమారు పది టీములు హాజరయ్యాయి.

యూత్ టోర్నమెంట్‌కు బాక్సర్లు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖ పోర్టు స్టేడియంలో జరుగుతున్న యూత్ ఉమెన్, మెన్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు నర్సీపట్నం నుండి ఆరుగురు బాక్సర్లు వెళ్లారు. సంబంగి రిషిత (51కేజీలు), అల్తీ శిరీష (48కేజీలు), కొంచాడ నందిని(49 కేజీలు), బొండా హేమ(50), బి.రాజరాజేశ్వరి(57) కేజీలు, శశికుమార్(70) కేజీల విభాగంలో వీరంతా టోర్నమెంట్ ట్రైల్స్‌కు వెళ్లడం జరిగింది. వీరితో పాటు శాప్ కోచ్ అబ్బు, ఉమెన్ కోచ్ వేంపాడ ప్రియాంక కూడా వెళ్లారు.

కోచ్‌లతో కలిసి వెళుతున్న బాక్సర్లు

రహదారుల నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలో సిమెంటు రోడ్లు నిర్మించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో వార్డుల పర్యటనలో భాగంగా కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి శనివారం పెదబొడ్డేపల్లి ప్రాంతంలోని 10, 11, 12, 14, 15వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, పెదబొడ్డేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.55 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. పెదబొడ్డేపల్లి ప్రాంతం ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని, ఇటీవల కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం ఉందని, దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. పెదబొడ్డేపల్లిలోని అమ్మవారి గుడి నిర్మాణానికి అయ్యన్నపాత్రుడు ఇచ్చిన హామీ మేరకు శంకుస్థాపన జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ గుడివాడ రాజునాయుడు, 11వ వార్డ్ ఇన్‌చార్జ్ రెడ్డి రాజు, చల్ల పోతురాజు, 12వ వార్డ్ యాదగిరిదాస్, జల్లూరి రాజా, 14వ వార్డ్ జోగిపాలెం కౌన్సిలర్ ఇటమశెట్టి వరహాలమ్మ, సత్తిబాబు, 15వవార్డు రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న విజయ్, పద్మావతి